నామా లేఖకు స్పందన

ఖమ్మం, డిసెంబర్ 12: పెనుబల్లి మండలం యేరుగట్ల గ్రామ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని దూరంగా మరో ప్రదేశానికి ఐకేపీ అధికారులు తరలించారు. దీంతో, అక్కడి వరకు ధాన్యాన్ని తరలించేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని వారు సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోలేదు. దీంతో, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కలెక్టర్‌కు ఈ నెల 9న నామా లేఖ రాశారు. యేరుగట్ల గ్రామంలో ధాన్యం నిల్వ ఉన్న చోటనే కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. దీనిపై అదనపు కలెక్టర్ పి.(శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) స్పందించారు. రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేస్తామని నామా నాగేశ్వరరావుకు తెలిపారు.

వసతి గృహాలు మెరుగ్గా ఉండాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం, డిసెంబర్ 12: వసతి గృహాలు మెరుగ్గా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. నయాబజార్ పాఠశాల ప్రాంగణంలోగల బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్‌ను, డార్మిటరీని, వసతి గదులను, నిత్యావసర సరుకులను, మెనూను పరిశీలించారు. సౌకర్యాలు ఏమేం ఉన్నాయో తెలుసుకున్నారు. ఈ వసతి గృహం అత్యవసర అవసరాలపై నివేదిక ఇవ్వాలని వార్డెన్ సైదులును ఆదేశించారు. మరమ్మతులను పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు దుప్పట్లు తదితరాలను వెంటనే అందించాలని బీసీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఆహారం, ఆహార పదార్థాల నాణ్యతలో లోపాలు ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు.

అబార్షన్ల నివారణపై దృష్టి సారించాలి

ఖమ్మం సిటీ/మామిళ్లగూడెం, డిసెంబర్ 12: అబార్షన్ల నివారణపై దృష్టి సారించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టంపై జిల్లా మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ కమిటీ సమావేశం గురువారం ఐడీవోసీలోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ.. అబార్షన్ల కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులు కలిసి నెలకోసారి తనిఖీ చేయాలన్నారు. 'సేవ్ ద గర్ల్ చైల్డ్'పై పాఠశాలల్లోని విద్యార్థులతో చర్చించాలన్నారు.

వరద బాధిత విద్యాసంస్థలకు 'రోటరీ' చేయూత

ఖమ్మం/ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 12: మున్నేరు వరదలతో దెబ్బతిన్న పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ ముందుకొచ్చింది. ప్రహరీ గోడలు నిర్మించింది. మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించింది. నయాబజార్ జూనియర్ కళాశాల కాంప్లెక్స్‌లో గురువారం డ్యూయల్ డెస్కులను అందించింది.

ఆటో డ్రైవర్లకు వైద్య పరీక్షలు

ఖమ్మం సిటీ, డిసెంబర్ 12: ఖమ్మంలోని ఆటో డ్రైవర్లకు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో, భక్త రామదాసు కళాక్షేత్రంలో, నయాబజార్ హైస్కూల్ ఆవరణలో వైద్య శిబిరాలను జిల్లా వైద్యోరోగ్య శాఖ గురువారం నిర్వహించింది. వీటిని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. డ్రైవర్లతో మాట్లాడారు. ఒత్తిడి తగ్గేందుకు యోగా చేయాలన్నారు. కార్మికులు తమ కుటుంబీకులతో వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

స్థానికులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

వేంసూరు, డిసెంబర్12: సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని లింగపాలెం గ్రామంలో మోరంపూడి భాస్కర్ రావు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయలపాలైన ఉడతనేని కృష్ణారావును పరామర్శించారు. సీపీఎం నాయకులు కొత్త సత్యం చిన్నకుమారుడు కొత్త వెంకటేశ్వరరావు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ నున్న రాంబాబు బాబాయ్ విజయరామారావు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

పలువురిని పరామర్శించిన మాజీఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 12: సత్తుపల్లి పట్టణానికి చెందిన రిటైర్డు ఉద్యోగి సెంచురెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికాగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం పరామర్శించారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన గండ్ర ఉషశ్రీ దీన్ దయాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారిని పరామర్శించారు.

ప్రతిభా పరీక్షా పత్రాల ఆవిష్కరణ

సత్తుపల్లి, డిసెంబర్12: మండల పరిధిలోని గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆర్‌జేడీ పీ.సత్యనారాయణరెడ్డి సందర్శించారు. తెలంగాణ బయాలజీకల్ సైన్స్ ఫోరం తరపున రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మండల స్థాయి టాలెంట్ టెస్టు ప్రశ్నాపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టాలెంట్ టెస్టుల్లో పాల్గొనడం ద్వారా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారన్నారు. అనంతరం పదోతరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో ఎం.జయరాజు, బీ.మాధవి, ఎన్.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులు ఖండించండి

సత్తుపల్లి, డిసెంబర్ 12: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గురువారం ఛలో హైదరాబాద్ వెళ్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. దేశంలో ఐసీడీఎస్ ప్రారంభించి 48 సంవత్సరాలు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ అరెస్టులో ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్ల అధ్యక్షురాలు ఉదయశ్రీ, నాయకులు నాగేంద్ర, రామేశ్వరి, నాగలక్ష్మి ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మున్సిపల్ అధికారుల వద్ద ప్రస్తావించిన మంత్రి తుమ్మల చేపట్టాల్సిన పనులపై దిశానిర్దేశం

నగరంలో ఎన్నెన్నో సమస్యలు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, డిసెంబర్ 12: ఖమ్మం నగరంలో రకరకాల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్న విషయాన్ని మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రస్తావించారు. కార్పొరేషన్ కార్యకలాపాలు, చేపట్టాల్సిన పనులపై ఆయన గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్యతో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇవీ సమస్యలు

''కార్పొరేషన్‌లో విలీనమైన పంచాయతీల్లో కార్మికులు సరిపడినంతమంది లేరని, తాగు నీటి ఎద్దడి ఉందని, ఫాగింగ్ యంత్రాలు/పనిముట్లు లేవని క్షేత్ర స్థాయి నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి'' అని మంత్రి తుమ్మల చెప్పారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ''పారిశుధ్య సిబ్బంది కొరత ఉంది. అటెండెన్స్ తప్పుగా నమోదవుతున్నది. నీటి లీకేజీ సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదు. పార్కులు, జంక్షన్ల నిర్వహణ సరిగ్గా లేదు'' అని చెప్పారు. విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. కుక్కల జనాభా నియంత్రణ ఆపరేషన్ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రభుత్వ సంస్థల్లో ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రైవేట్ సంస్థల్లోనూ వీటి నిర్మాణం జరిగేలా చూడాలని ఆదేశించారు. రాబోయే 50 ఏళ్లకు సరిపడేలా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలన్నారు. స్లాటర్ హౌస్ కు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని ఆర్డీవోను ఆదేశించారు.

దిశానిర్దేశం

వివిధ రకాల సమస్యల పరిష్కారానికి మంత్రి దిశానిర్దేశం చేశారు. నగరంలో వరద నియంత్రణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ''రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంపులు నిర్మిస్తుంటగే సిబ్బంది సైలెంట్‌గా ఎందుకు ఉంటున్నారు'' అని ప్రశ్నించారు. రోడ్లను ఆక్రమించిన ర్యాంపులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఫంక్షన్ హాల్స్, వైన్ షాపుల ముందు వాహనాల పార్కింగ్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిని పరిష్కరించాలన్నారు. గంజాయి విక్రేతలపై పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. వర్షాకాలానికి ముందుగానే ధంసలాపురం ఫ్లైఓవర్ సహా రాజమండ్రి రహదారి పూర్తి కావాలని ఆదేశించారు. డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి.(శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఖమ్మం, డిసెంబర్ 12: నగరంలోని నర్తకి థియేటర్ రోడ్డులో రైల్వే నిధులతో సీసీ రోడ్డు, కాలువలు, పైప్‌లైన్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం శంకుస్థాపన చేశారు.

జిల్లాలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
రైతులకు రూ.348 కోట్లు చెల్లిస్తున్నాం: డీసీఎస్ మేనేజర్

65 శాతం వరి కోతలు పూర్తి

మాట్లాడుతున్న సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ శ్రీలత

కూసుమంచి, డిసెంబర్ 12: జిల్లావ్యాప్తంగా ఈ వానకాలంలో 2.90 లక్షల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేయగా.. అందులో 65 శాతమైన 2 లక్షల ఎరాల్లో వరి కోతలు పూర్తయ్యాయని జిల్లా సివిల్ సప్లయిస్ విభాగం (డీసీఎస్) మేనేజర్ ఘంటా శ్రీలత అన్నారు. 22,382 మంది రైతుల నుంచి రూ.348 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కూసుమంచిలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. డీఆర్‌డీఏ ద్వారా 142, పీఏసీఎస్‌ల ద్వారా 162, డీసీఎంఎస్ ద్వారా 28, మెప్మా ద్వారా 3 కేంద్రాలు సహా జిల్లాలో మొత్తం 340 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల ధాన్యాన్ని సేకరించినట్లు వివరించారు. రైతులు తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని తెస్తున్నందున కొనుగోళ్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకొని రావాలని కోరారు. ఇప్పటి వరకు 22,382 మంది రైతుల నుంచి 1,50,356 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. సన్నాలకు ప్రభుత్వం ఇచ్చే బోనస్ నగదు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు చెప్పారు. జిల్లాలో 62 మిల్లులకు ఈ ధాన్యాన్ని పంపుతున్నట్ల తెలిపారు. ఇప్పటి వరకు ధాన్యం విక్రయించిన రైతుల్లో 72 శాతం మందికి నగదు జమ అయినట్లు చెప్పారు. అనంతరం ఆమె కూసుమంచిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.

ప్రతిభను వెలికి తీసేందుకే పోటీలు

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 12: క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్-2024 క్రీడా పోటీలు అని మున్సిపల్ చైర్మన్ రవి బాబు అన్నారు. గురువారం సత్తుపల్లి మున్సిపాలిటీ స్థాయిలో స్థానిక బాలుర జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మున్సిపల్ చైర్మన్ మహేష్ బహుమతులు అందజేశారు.

వేంసూరు, డిసెంబర్ 12: గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించేందుకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. విజేతలకు బహుమతులను ఏఎంసీ చైర్మన్ ఆనందబాబు అందజేశారు.

వైరాటౌన్, డిసెంబర్12: వైరా సాంఘిక సంక్షేమ పాఠశాలలో సిఎం కప్ టోర్నమెంట్‌ను మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పేర్కొన్నారు.

ఖమ్మం రూరల్, డిసెంబర్ 12: సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు మండల విద్యార్థుల ఎంపికలు గురువారం ప్రారంభమయ్యాయి. కొద్ది రోజులుగా గ్రామస్థాయిలో పోటీలు నిర్వహించిన అధికారులు.. 501 మంది క్రీడాకారులను మండల స్థాయికి ఎంపిక చేశారు. దీంతో గురువారం మండలంలోని గొల్లగూడెం గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి ఎంపికలు చేపట్టారు. తొలిరోజు ఎంపికలను డీవైఎస్‌వో తుంబూరి సునీల్‌రెడ్డి, మద్దులపల్లి ఏఎంసీ చైర్మన్ హరినాథబాబు ప్రారంభించి మాట్లాడారు. మండల నుంచి ఎంపికయ్యే విద్యార్థులు మండలానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

గడ్డి మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

కూసుమంచి, డిసెంబర్ 12: మానసికంగా సక్రమంగా లేని వృద్ధుడు పొలం వద్ద గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కూసుమంచి మండలం గుర్వాయిగూడెంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గుర్వాయిగూడేనికి చెందిన బొజ్జా చినవెంకటరెడ్డి (80) కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం పొలం వద్ద గడ్డిమందు తాగి పడిపోయాడు. పొరుగు రైతులు గమనించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. వారు అతడిని ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మరణించాడు. ఏఎస్ఐ శ్రీధర్‌చారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భూ తగాదాలో ఘర్షణ

తొమ్మిది మందికి గాయాలు..

కూసుమంచి, డిసెంబర్ 12: అసైన్డ్ భూమి తగాదాలో రెండు కుటుంబాలకు చెందిన తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన కూసుమంచి మండలం నాయక్‌గూడెంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..

నాయకన్‌గూడెం సరిహద్దు మోతె మండలం సింగరేణిపల్లి శివారులో 2.19 ఎకరాల వ్యవసాయ భూమిపై కోర్టులో కేసు ఉంది. ఈ భూమిపై పట్టు కోసం కందుల రాజా, శనగ వీరబాబు కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. కేసులు అవుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ఈ రెండు కుటుంబాల వారు ఆ భూమి వద్దకు చేరుకొని ఆధిపత్యం కోసం ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో కర్రలు, రాళ్లతో పరస్పరం దాడి చేసుకున్నారు. తమ వారిలో ఆరుగురి గాయాలైనట్లు కందుల రాజా, తమ వారిలో ముగ్గురికి గాయాలైనట్లు శనగ వీరబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కూసుమంచి ఏఎస్ఐ శ్రీధర్‌చారి.. క్షతగాత్రులను ఆసుపత్రికి పంపి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శిగా రమేశ్

ఖమ్మం రూరల్, డిసెంబర్ 12: సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శిగా బండి రమేశ్ ఎన్నికయ్యారు. మండలంలోని ఏదులాపురంలో గురువారం జరిగిన ఆ పార్టీ మహాసభలో ఆ పార్టీ ప్రతినిధులు ఆయనను డివిజన్ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

వైరా డివిజన్ కార్యదర్శిగా వీరభద్రం

కొణిజర్ల, డిసెంబర్ 12: మండలంలోని సింగరాయపాలెం గ్రామంలో జరిగిన వైరా డివిజన్ మహాసభలో వైరా డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన డివిజన్ కార్యదర్శిగా భూక్యా వీరభద్రం ఎన్నుకోగా వీరితో పాటు, 23 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి

సత్తుపల్లి, డిసెంబర్ 12: పండుగల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉచిత బస్సుల సౌకర్యానికి తగినట్లుగా బస్సుల సంఖ్య పెంచాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్టీసీ డీఎం కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బాబురావుకు వినతి పత్రం అందజేశారు.

తోపుడు బండి అందజేత

వైరాటౌన్, డిసెంబర్ 12: పర్పుల్ డీఎన్ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ నాగసుధ సహకారంతో పర్పుల్ డీఎన్ఏ సొసైటీ కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో తాటిపూడిలో కూరగాయలు అమ్ముకునే నిమిత్తం రూ.10వేలు విలువ చేసే తోపుడు బండిని వైరాలోని సాయిరాం మెడికల్ షాపు వద్ద అందించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మిట్టపల్లి భాస్కర్, చౌడవరపు బద్రినారాయణ, మిత్రులు కట్ల సురేష్, శబరి, గోపి పాల్గొన్నారు.

ఎంపీడీవోకు అఖిలపక్ష నాయకుల వినతి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 12: ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరైన తర్వాత నిలిచిపోయిన ఇళ్ల లబ్ధిదారులకు, బిల్లులు మంజూరు కాకుండా ఆగిపోయిన ఇళ్ల లబ్ధిదారులకు ప్రస్తుత ప్రభుత్వంలో ప్రాధాన్యమివ్వాలని అఖిలపక్ష నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శిలార్‌కు గురువారం వారు వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ హాస్పిటల్‌ను బలోపేతం చేయాలి

వైరాటౌన్, డిసెంబర్ 12: ప్రభుత్వ హాస్పిటల్‌ను బలోపేతం చేయాలని, ప్రైవేటు హాస్పిటల్‌లో దోపిడీని అరికట్టాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కె.అర్జున్‌రావు అన్నారు. వైరా మండలం కొండకొడిమలో పీవైఎల్, పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో మౌలిక వసతులను కల్పించాలని, డాక్టర్లు నర్సులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోదుగు సంతోష్, మణి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

'మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలి'

ఖమ్మం రూరల్, డిసెంబర్ 12: నటుడు మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎదురుగట్ల చిట్టిమల్లు అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురానికి చెందిన చిట్టిమల్లు గతంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలోల స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేశారు. గాంధీ వేషధారణలో గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌కు వచ్చిన చిట్టిమల్లు.. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్‌బాబుపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎస్‌హెచ్‌వోకు ఫిర్యాదు అందించారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

కొణిజర్ల, డిసెంబర్12: ఖమ్మం జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని లాలాపురం గ్రామంలో ఎస్.డీ.పాషా అధ్యక్షతన జరిగిన రైతుసభలో రాంబాబు మాట్లాడారు. రైతుభరోసా రెండు పంటలకు కలిపి ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధం

సత్తుపల్లి, డిసెంబర్ 12: మండలంలోని జగన్నాథపురం నుంచి సత్తుపల్లికు మట్టి తరలిస్తున్న ఓ టిప్పర్ గురువారం ఉదయం సత్తుపల్లి శివారులో షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామం నుంచి సత్తుపల్లికు మట్టి తరలిస్తున్న టిప్పర్ ఇంజన్‌లో సాంకేతిక లోపంతో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంజన్ దగ్ధమైంది. అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మల్టీడిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశం

సత్తుపల్లి, డిసెంబర్ 12: కొత్తగూడెం సింగరేణి ఏరియాలోని కిష్టారం ఓసీలో గురువారం మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ.. సీఎండీ బలరాం ఆదేశానుసారం ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకు ప్రతిఒక్కరూ నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని దృక్పథంతో 11 ఏరియాల్లో ఈ మల్టీడిపార్ట్‌మెంట్‌టీం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

తల్లంపాడులో పర్యటించిన ఎస్సీ కమిషన్ చైర్మన్

ఖమ్మం రూరల్, డిసెంబర్ 12: ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో గురువారం పర్యటించారు. గ్రామంలోని ఎస్సీలతో ముఖాముఖిగా మాట్లాడారు. జీవనాధారం కోసం చేసే పనులు, ఉద్యోగ అవకాశాలు, సొంత సాగు భూములు, ఇళ్లు తదితర అంశాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

పెనుబల్లి, డిసెంబర్12: ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని సుప్రీంకోర్టు ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్‌కు విచ్చేసిన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కమిషన్ డాక్టర్ జస్టిష్ షమీమ్‌అక్తర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.

'మొదటి ఎంపీపీగా రామయ్య సేవలు చిరస్మరణీయం'

రామయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు, నాయకులు

తిరుమలాయపాలెం, డిసెంబర్ 12: ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొంది మండల మొదటి ఎంపీపీగా మండల అభివృద్ధికి ఉడుగు రామయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు పేర్కొన్నారు. మండలంలోని కొక్కిరేణికి చెందిన ఉడుగు రామయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తాతా మధు.. గురువారం ఆయన నివాసానికి వెళ్లి అతడి కుటుంబ సభ్యులు పరామర్శించారు.

నివాళి అర్పించిన ఎమ్మెల్సీ మధు

ఖమ్మం, డిసెంబర్ 12: నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారి, ఉషశ్రీ చిట్‌ఫండ్స్ అధినేత చేకూరి సత్యం బాబు ఇటీవల మృతిచెందారు. స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో గురువారం పెద్ద కర్మకు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ హాజరయ్యారు. సత్యం బాబు చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళి అర్పించారు.

ప్రభుత్వ కళాశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 12: స్థానిక బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర